


నవభూమి
హైదరాబాద్
27 ఆగస్టు,2025 బుధవారం | పేజీలు:16
www.epaper.navabhoomi.in


## దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని

# తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు సిరిసిల్ల కే కన్వెన్షన్ హల్ లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సోసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. సన్న వడ్లు పండించే రైతుల కు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్‌గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 2 లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూలి ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,లి బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూలి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## 365 రోజులు నేతన్నలకు పని కల్పిస్తున్న

# రేవంతన్న ప్రభుత్వం

- మంత్రి తుమ్మల నేత కార్మికులకు నేతన్న పొదుపు.. నేతన్న భద్రత పథకాల లబ్ధిదారులకు 68.77 కోట్ల రూపాయల చెక్కులను సిరిసిల్లలో పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

15

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** ఇందిరా మహిళా శక్తి పథకంతో ప్రజా ప్రభుత్వంలో నేతన్నలకు మహర్దశ పట్టిందని చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో నేతన్న పొదుపు నేతన్న భద్రత పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేనేత రంగానికి సుమారు రూ.1000 కోట్ల నిధుల విడుదల చేశామన్నారు. రూ.168 కోట్లతో తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా నేతన్న పొదుపు, భరోసా, భద్రత పథకాల అమలు చేస్తుమన్నారు.గత ప్రభుత్వంలో సిరిసిల్ల శాసనసభ్యుడు చేనేత జౌళి శాఖ మంత్రి గా ఉన్నప్పటికీ మాటలు చెప్పారు గాని బాకీలు మాఫీ చేయలేదన్నారు నేత కార్మికుల కుటుంబాలలో పొదుపు ప్రోత్సహించడానికి వారి భద్రత కోసం రెండు సంవత్సరముల కాలపరిమితితో పరిణతి చెందే విధముగాఈ పథకమును అమలు పరుస్తున్నామన్నారు.

చేనేతరంగం:చేనేతకార్మికులు మరియు వారి అనుబంధ కార్మికులకు నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేస్తే ప్రభుత్వం తనవాటాగా 16 శాతం పొదుపుఖాతాలోజమచేస్తుందన్నారు

2024-25 సంవత్సరములో రూ.290.09 కోట్లు 36133 చేనేతకార్మికుల / అనుబంధ కార్మికుల ఖాతాలో జమచేయడం వలన లబ్ధిపొందడం జరిగినది.

2025-26 వ సంవత్సరానికి గాను 33,913 మంది నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు.

వారి ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వ వాటాగా రూ.13.56 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు

మరమగ్గాలరంగం:మరమగ్గాలకార్మికులు/అనుబంధ కార్మికుల నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమ చేస్తే ప్రభుత్వం తన వాటాగా 8 శాతం పొదుపుఖాతాలోజమచేస్తుంది

ఈ పథకంలో ప్రభుత్వం తన వాటానురూ.34.07 కోట్లు 11,698కార్మికుల / అనుబంధ కార్మికుల ఖాతాలో జమచేయడంజరిగినది.

2025-26 సంవత్సరములో మూడు సంవత్సరముల కాలపరిమితి ఈ ఆగష్టులో ముగుస్తున్నందున పొదుపు మరియు ప్రభుత్వ ప్రోత్సాహం కలిపిరూ.68.14 కోట్లు ప్రస్తుతము కార్మికుల ఖాతాలో జమచేయడం కోసం విడుదల చేయడము జరుగుతున్నది.

## బహదూర్ పల్లి టేక్ మహీంద్రా

# యునివర్సిటీలో డ్రగ్స్ కలకలం

- తనిఖీలో 1,5 కేజీల గంజాయి-45గ్రాముల ఓడీవీడ్-28డ్రగ్స్ ప్యాకెట్స్-వెయింటింగ్ మిషన్ స్మాట్ ఫోన్లు స్వాధీనం,
- ఐదుగురు విద్యార్థుల నిర్ధారణ -అరెస్ట్

13

# వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి

## భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** వినాయక చవితి నవరాత్రి వేడుకల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలను ఏర్పాటు చేసేముందు నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద నుండి ఇంటిమేషన్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని, అనుమతి పొందిన మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. కాబట్టి మండప నిర్వాహకులు చట్టబద్ధమైన అనుమతులు తీసుకొని ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. అలాగే ఆయన భక్తులకు విజ్ఞప్తి చేస్తూ...పండుగ సందర్భంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు లేకుండా మండపాల వద్ద క్రమశిక్షణ పాటించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో పండుగను పండుగలా చేసుకుందాం అన్నారు. భద్రతా చర్యల్లో ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

# జాతీయ క్రీడా దినోత్సవం - సైక్లింగ్ ర్యాలీకి ముఖ్య అతిథిగా, రాష్ట్ర గవర్నర్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 31వ తేదీ, ఆదివారం నిర్వహించబడుతున్న సైక్లింగ్ ర్యాలీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ మేరకు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవిలు ఈ రోజు రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానించారు. "ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు వివరించారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం 7 గంటలకు గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేట్ వద్ద సైక్లింగ్ ర్యాలీ ప్రారంభం కానుంది. గవర్నర్ ఈ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి, తప్పకుండా హాజరవుతానని తెలిపారు.

# మట్టి వినాయకుల పంపిణీ చేసిన బీజేపీ సీనియర్ నాయకుడు నర్సింగ్ యాదవ్

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్‌లో మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ప్రోత్సాహంతో బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ అభ్యర్థి నర్సింగ్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ యాదవ్ మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రి వేడుకల్లో పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయకులను ఉపయోగించడం మంచిదని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, విష్ణు, నరసింహారెడ్డి, రఘు, జ్యోతి తదితర స్థానికులు పాల్గొన్నారు.



# ఆగపల్లి - మంచాల రోడ్డు పనులు ప్రారంభించాలి

- సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు
- కఘాజ్ ఘాట్‌లో సీపీఎం నేతల నిరసన



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి):** ఆగపల్లి గ్రామం నుండి మంచాల మండల కేంద్రం వరకు రహదారి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగజ్ ఘాట్ సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా రోడ్డు ఇప్పటి వరకు పూర్తి చేయక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ మధ్య కాలంలో వర్షాలు పడుతుండటంతో రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలవడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అని గొప్పలు చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పనులు చెయ్యడం లేదని మండిపడ్డారు. పేద ప్రజల భూములను ప్రయివేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండ ప్రజలకే ఇవ్వాలని అనాజ్ పూర్ గ్రామంలో నిరసన తెలిపిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించకుంటే, పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి కందుకూరి యాదగిరి, నాయకులు కందుకూరి నగేష్, దూసరి యాదయ్య, బిక్షపతి, దానయ్య, భరత్, కృష్ణ, రాజు, రంజిత్, మణి పాల్గొన్నారు

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దు

- కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి వినతి
- ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించం
- ప్రజా పాలన పేరిట అభివృద్ధికి తూట్లు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాన్ని మరోచోటికి తరలించొద్దని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కొంగర కలాన్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజలకు 1969వ సంవత్సరం నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులో ఉన్నదని చెప్పారు. కాగా ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ సమీపంలో మంఖాల్ కు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల ఇక్కడి ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా, కార్యాలయాలను నియోజకవర్గం నుంచి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోతామని చెప్పారు. ఈ అంశాలను జిల్లా కలెక్టర్ కు సవివరంగా తెలిపి, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనుకకు తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యథావిధిగా కొనసాగించాలని కలెక్టర్ ను కోరామని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన పేరిట అభివృద్ధికి తూట్లు పొడుస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తే చూస్తూ ఊరుకోబోమని ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు సత్తు వెంకట రమణ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కర్నాటి రమేష్ గౌడ్, కృపేష్, జెర్కొని రాజు, చంద్రయ్య, భాష, జంగయ్య, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్యకు పరిష్కారం

- రూ.1.50 కోట్లతో వరద నీటి కాలువ నిర్మాణం
- పరిశీలించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 26:** వరద ముంపు సమస్య పరిష్కారం కోసం చేపట్టిన వరదనీటి కాలువ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వరదనీటి కాలువ నిర్మాణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాల్వ నిర్మాణం వల్ల కాలనీ వాసులు, ప్రయాణికులు, వాహనదారులకు సౌకర్యం కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శరత్ రెడ్డి, మేనేజర్ సునీత, చందానగర్ సర్కిల్ ఏఈ సంతోష్, ఎలక్ట్రికల్ ఏఈ రవిచంద్ర, సిబ్బంది, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మర్రాపు గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో నిరాధరణ

### రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యం

### వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణహిత మట్టి విగ్రహాల పంపిణీలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి డివిజన్‌కు కనీసం 1000 నుండి 2000 వరకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిందని, దీనివల్ల ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగిందని ఆమె గుర్తుచేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మంచి సంప్రదాయాన్ని పూర్తిగా విస్మరించిందని కార్పొరేటర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం, పరిపాలనా వైఫల్యం కారణంగా ఈసారి ప్రతి డివిజన్‌కు కేవలం 200 విగ్రహాలకే పరిమితం చేశారని ఆమె ఆరోపించారు. ఇది ప్రజల ఆత్మీయ విశ్వాసాలను అవమానించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు పెద్ద దెబ్బ అని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు లభించాల్సిన సౌకర్యాలను కత్తిరించడం, పర్యావరణహిత కార్యక్రమాలను అణగదొక్కడం ప్రస్తుత ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా తెలియజేస్తోందని రోజాదేవి రంగారావు అన్నారు. రేవంత్ రెడ్డి కేవలం మాటలకే పరిమితమయ్యారని, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు. ప్రజలు ఈ నిర్లక్ష్య వైఖరిని తప్పకుండా గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని ఆమె హెచ్చరించారు

# జైపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్‌రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ జైపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్‌గా మీసాల చంద్రయ్య ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్‌గా మీసాల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశానికి మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,బండి పద్మక్క తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రముఖులు బొల్లం లక్ష్మణ్ పాల్గొన్నారు. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్‌గా ఎన్నికైన మీసాల చంద్రయ్యకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు

# రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగునీరు

- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు
- బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 26:** రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ విమర్శించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ పర్యటించారు. గత కొంత కాలంగా రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు, అధ్వాన్నంగా మారిన స్మశానవాటిక కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిష్కరించకపోవడంతో సమస్య మరింత జఠిలంగా తయారై దుర్వాసనతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. డ్రైనేజీ పరిస్థితులు, రోడ్ల దుస్థితిని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, రంజిత్, శివ యాదవ్, ఆనంద్, రాము, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి -** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు వినాయక ప్రతిమలను పంపిణీ చేసారు. ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

- పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలి




**ఉప్పల్ -నవభూమి:** పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ కృషి చేయాలని, పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హెచ్ఎండీఏ సహకారంతో ఏర్పాటు చేసిన మట్టి గణపతులను హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ ముందు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ మట్టితో చేసిన వినాయకులను ప్రోత్సహించాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలు అందంగా కనిపించినా పూజల అనంతరం వాటిని చెరువులు నాళాలలో నిమజ్జనం చేయడం వలన నీరంతా కలుషితమై నీటి రంగు మారడమే కాక తాగడానికి పనికి రావన్నారు. పైగా ఆయా చెరువులు నాళాలలో ఉండే చిన్నజీవులు తాగడానికి ఇబ్బంది పడతాయని ఆయన వివరించారు. పూజలు అందుకున్న మట్టి వినాయక విగ్రహాలను మన ఇంట్లోనే నిమజ్జనం చేసి ఆ నీటిని మొక్కలలో మొక్కల కుండీలలో పోయాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్న వారం అవుతామని పేర్కొన్నారు. ఇటువంటి విషయాలు పిల్లలకు తెలియజేసి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వారు అన్నారు. నగరంలో వైభవంగా నిర్వహించుకొనే వినాయక చవితి పండుగ సందర్భంగా అందరూ ఇండ్లలోనూ, అపార్ట్మెంట్స్ కాలనీ, బస్తీల్లో సామూహికంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు.నగరంలో కాలుష్యం పెరగకుండా అందరూ తమవంతు కృషి చేయాలని కోరారు. మానవ సమాజ మనుగడకే ముప్పుగా పరిణమిస్తున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరముందన్నారు. పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను వాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ ఖైరతాబాద్ అధ్యక్షుడు కళ్యాణ్, సీపీఐ హైదరాబాద్ జిల్లా నేత చెట్టుకింది శ్రీనివాస్,నేతలు వంశీ, అరుణ్, అశోక్, ప్రతిమ, కీర్తి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్‌గా రేగళ్ల సతీష్ రెడ్డి ఎన్నిక



**ఉప్పల్, నవభూమి –** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సెంట్రల్ కమిటీ సెక్రటరీలు నాయిని బుచ్చి రెడ్డి , ఆలే భాస్కర్ , అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డి ని ఏకగ్రీవంగా అఖిలపక్ష నాయకులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినటువంటి సీనియర్ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. 2022,2024,2025 మూడు పర్యావరణలు కాప్రా కన్వీనర్ గా 2023 కాప్రా ఇన్చార్జిగా భగవంతుడు గణనాథుని సేవలు చేయడం నా అదృష్టమని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను

# రుద్రారంలో మట్టి వినాయకుల పంపిణీ, పర్యావరణ పరిరక్షణ, దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యం



**హైదరాబాద్ – నవభూమి ప్రతినిధి–** పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్వయంసేవకులు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రుద్రారం గణేష్ గడ్డ దేవస్థానం మరియు శివాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టి గణపతిని పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా,ప్రతి వినాయక మండపంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలను ఉంచాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు, దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బలరాం, శివలింగం, ఆంజనేయులు,ఆదిత్య రెడ్డి, అరవింద్ గౌడ్,మనోజ్,సాయి యాదవ్,సాయి తేజ గౌడ్,చింటూ నరేందర్,శ్రీకాంత్ రెడ్డి,పండు,రంగ వంటి, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్న మన్నె మహేశ్ యాదవ్



**కుత్బుల్లాపూర్ –ఆగష్టు 26: (నవభూమి ప్రతినిధి)** కెఎస్ఆర్ ముఖ్య అనుచరుడు మన్నే మహేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కెఎస్ఆర్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు

# ఉప్పల్ పిహెచ్సి సూపర్వైజర్ భోగ ప్రకాష్ సేవలు అభినందనీయం

■ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్ –నవభూమి:** ఉప్పల్ పిహెచ్సిలో , పిహెచ్సి సూపర్వైజర్ గా భోగ ప్రకాష్ సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు పదోన్నతి పై ఎక్స్టెన్షన్ ఆఫీసర గా వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పదోన్నతి పై వెళుతున్న భోగ ప్రకాష్ మరియు మరియు గొంగిడయ్యకి శాలువాతో సత్కరించి వారి సేవలు చాలా అభినందనీయమని ఉప్పల్ పిహెచ్సి అంటే భోగ ప్రకాష్ అని ఒక ప్రత్యేక మార్కు వేసుకున్నారని పార్టీలకు అతీతంగా ఏ నాయకులు వచ్చినా సమాన భావంతో చూసే ఏకైక వ్యక్తి అని ఉప్పల్ పిహెచ్సి ని తన విశిష్ట పనితనంతో ఎన్నో అవార్డులు ఉప్పల్ పీహెచ్సీకి వచ్చిన విషయంలో, తన కృషి ఎంతో ఉందని కొనియాడారు, ఉప్పల్ పిహెచ్సి భోగ ప్రకాష్‌ను ఎప్పటికీ మరిచిపోదని తాను ఎక్కడ పనిచేస్తున్న అక్కడ సహ ఉద్యోగులు మంచి మిత్రుని పొందుతారని ,వారిని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఉప్పల్‌కి పిలిపించుకుంటామని అన్నారు,ఈకార్యక్రమంలో ఉప్పల్ పిహెచ్సి వైద్య అధికారి సౌసల్యారాన్ని పీహెచ్సీ సిబ్బంది మొదలగురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు జగ్గారెడ్డి చేయూత

■ శత్రువుపై నిప్పులు చెరిగి చుక్కలు చూపించే జగ్గారెడ్డిలో ఉన్న మానవీయ కోణం. రాష్ట్ర ప్రజలకు చిర పరిచితమే







**హైదరాబాద్ 26 ఆగస్టు (నవభూమి ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన 9 ఏళ్ల సుష్మ జీవితం విషాదకర మలుపు తిరిగింది. దసరా పండుగ సందర్భంగా అమ్మమ్మ ఇంటికి వెళ్లిన చిన్నారి సుష్మ అనుకోకుండా చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్రమైన అనారోగ్యానికి గురై, గత తొమ్మిది సంవత్సరాలుగా మంచానికే పరిమితమై ఉంది. చిన్నారి అమాయకపు కన్నుల్లో కలలు నశించిపోతున్న ఈ సమయంలో, ఆర్థిక ఇబ్బందులతో అసహాయంగా ఉన్న తండ్రి మహేష్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయలేక కుంగిపోతున్నాడు. ఈ విషయం గాంధీ భవన్ మీడియా ద్వారా తెలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రజల మనసుల్లో ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జగ్గారెడ్డి హృదయం కదిలింది. వెంటనే స్పందించి సుష్మ తండ్రి మహేష్‌ను పిలిపించుకొని చిన్నారి చికిత్సకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో సుష్మకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు తక్షణమే నిర్వహించాలని డాక్టర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. చిన్నారికి శస్త్రచికిత్స అవసరమని తేలితే మరింత ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా కలుసుకొని మొత్తం వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సుష్మ చికిత్స కోసం జగ్గారెడ్డి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జగ్గారెడ్డి ఈ చర్య ఒక్కసారిగా సుష్మ కుటుంబానికి ఆశాకిరణంగా మారింది. కన్నీటి బిందువులు సంతోషాశ్రువులుగా మారుతున్నాయి. రాజకీయాలను మించి మానవత్వాన్ని ముందుకు పెట్టే ఆయన ఉదారత మరోసారి హృదయాలను హత్తుకుంది. చిన్నారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపే దాతలు, సహాయం చేయాలనుకునే వారు నేరుగా సుష్మ తండ్రి మహేష్‌ను 95534 61480 నంబర్‌లో సంప్రదించాలని జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఎప్పుడూ నిస్వార్థంగా నిలిచే, ఏ కష్టకాలంలోనైనా సహాయం చేయడానికి ముందుంటూ, పేదలకు అండగా నిలిచే అరుదైన నాయకుడిగా జగ్గారెడ్డి మరొకసారి తన హృదయపూర్వక మానవత్వాన్ని చాటుకున్నారు. సుష్మ వంటి చిన్నారుల కష్టాల్లో సాయం చేస్తూ, ఎన్నో కుటుంబాలకు కొత్త జీవం పోశారు. ఈ ఉదార హస్తం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది.

## కానాజిగూడ కల్వర్టు బ్రిడ్జి పనులు తుది దశలో

# త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం

■ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో, వెంకటాపురం డివిజన్ పరిధిలోని కానాజిగూడ కల్వర్టు బ్రిడ్జి నిర్మాణ పనులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రూ. 2.3 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న ఈ బ్రిడ్జి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుందని ఆయన తెలిపారు. స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులతో కలిసి జరిగిన ఈ సందర్శనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జి కోసం నిధులను పొందేందుకు చాలా కృషి చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేశాం. కొద్ది రోజుల్లోనే ఈ బ్రిడ్జి పూర్తయ్యి, స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురానున్నాం అని చెప్పారు. పలువురు స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రిడ్జి పనుల పర్యవేక్షనకు సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబితా, అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అమీనుద్దీన్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, మోసిన్, శ్రీనివాస్, సురేష్, శరణగిరి, యాదగిరి గౌడ్, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వాసు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి -** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ సర్కిల్ నుండి గోనెమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ, సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఉదయం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రహదారిని విస్తరిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత కాలనీలో నూతన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు ,ఉప్పల్ లోని విటి కమాన్ వద్ద గురువారం గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ గారు ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ గారు,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, మహంకాళి రాజు ముదిరాజ్, మాశెట్టి రాగవేందర్ గుప్తా కాయ హనుమంత్ ,బోడిగా మల్లేష్ గౌడ్,తోకట రాజు,కావాలి రాము ముదిరాజ్, రంగుల్లా శేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయకులను కార్పొరేటర్ రావుల శేషగిరి చేతులు మీదిగా మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ

**కుత్బుల్లాపూర్- ఆగష్టు 26:**(నవభూమి ప్రతినిధి) నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం 125 డివిజన్ గాజులరామారం వార్డ్ ఆఫీసులో మట్టి వినాయకులు పంపిణీ చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి  ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయి నేత జగదీశ్వర్ రెడ్డి మురళీకృష్ణ భాస్కర్ వీరాచారి పాండు ప్రసాద్ రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు



# కిసాన్ క్రాఫ్ట్ 20 సంవత్సరాలు:
## వ్యవసాయ ఆవిష్కరణను ప్రపంచ పటంలోకి తీసుకెళ్ళింది

■ **అగ్రగామి అగ్రిటెక్ కంపెనీ కిసాన్ క్రాఫ్ట్ లిమిటెడ్ 50 లక్షల మంది రైతులను శక్తివంతం చేసింది**



**ఖైరతాబాద్ ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి)-** %కిసాన్ క్రాఫ్ట్ 20 సంవత్సరాలు: వ్యవసాయ ఆవిష్కరణను ప్రపంచ పటంలోకి తీసుకెళ్ళింది అగ్రగామి అగ్రిటెక్ కంపెనీ కిసాన్ క్రాఫ్ట్ లిమిటెడ్ 50 లక్షల మంది రైతులను శక్తివంతం చేసింది2005లో చిన్న రైతులకు వ్యవసాయ యం త్రీకరణను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ప్రారంభమైన కిసాన్ క్రాఫ్ట్, ఈరోజు భారతదేశం లోని చిన్న వ్యవసాయ పరికరాల విభాగంలోనే అతిపెద్ద కంపెనీగా ఎదిగించి, ఇది సాగు యొక్క ప్రతి దశకు 300 కంటే ఎక్కువ మోడళ్లను అం దిస్తోం ది.కంపెనీ గ్రామీణాభివృద్ధికి విశేషమైన సహకారం అందించింది మరియు దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది.2017లో విత్తనాల పరిశోధన %ఃడ% అభివృద్ధి (సీడ్స్ ఆర్%ఃడ%డి) విభాగాన్ని స్థాపించడం ద్వారా వాతావరణ నిరోధక ధాన్యం మరియు కూరగాయ విత్తనాలను అభివృద్ధి చేయడంలో తమ వ్యూహాత్మ క కట్టు బాటును బలోపేతం చేసింది.ప్రస్తుతం కిసాన్ క్రాఫ్ట్ 50ం దేశాలకు ఎగుమతులను విస్తరించడమే కాకుండా భారతదేశాన్ని చిన్న వ్యవసాయ పరికరాల గ్లోబల్ తయా రీ కేంద్రంగా స్థాపించేందుకు కృషి చేస్తోంది. వ్య వసాయ యం త్రాలు, పరికరాలు మరియు విత్తనాల రంగంలో అగ్రగామి అగ్రిటెక్ సంస్థ కిసాన్ క్రాఫ్ట్ లిమిటెడ్, ఆగస్టు 26, 2025న తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకోబోతోంది. 2005లో చిన్న మరియు సరిహద్దు రైతు లకు చవకైన పరిష్కా రాలను అందించాలనే లక్ష్యం తో స్థాపించబడిన ఈ సంస్థ, భారత వ్యవసాయ రంగం లో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా వ్యవసాయ పరికరాల ఎగుమతిలో బలమైన ఆటగాడిగా ఎదిగింది.2005లో శ్రీ రవీంద్ర అగర్వాల్ బెంగళూరులోని ఒక చిన్న గ్యారేజ్ లో ప్రారంభించిన కిసాన్ క్రాఫ్ట్, చిన్న రైతు లకు యం త్రీకరణను అందుబాటులోకి తీసుకురావడం మరియు చవకగా అం దించడం లక్ష్యం గా ముందుకు వచ్చింది. రెండు దశాబ్దాలలో ఇది భారతదేశంలోని చిన్న వ్యవసాయ పరికరాల రంగంలోనే అతిపెద్ద కంపెనీగా మారింది, దేశవ్యాప్తంగా 50 లక్షల మం దికి పైగా రైతులు దీనిపై నమ్మకం ఉంచారు. ఈరోజు కిసాన్ క్రాఫ్ట్ భూమి సిద్ధం, విత్తనం వేయడం, పంట నిర్వహణ, కోత మరియు కోత అనం తర పనుల వరకు మొత్తం వ్యవసాయ చక్రానికి 300 కంటే ఎక్కువ మోడళ్లను అందిస్తోంది.గత కొన్ని సంవత్సరాలలో కిసాన్ క్రాఫ్ట్, చిన్న మరియు సరిహద్దు రైతులకు చవకైన యం త్రీకరణను ప్రోత్సహిం చడం ద్వారా కార్మికుల కొరత మరియు ఉత్పాదకత సవాళ్లకు పరిష్కా రాలను అందించింది. బి ఐ ఎస్: ఐ ఎస్ ఐ ధృవీకరిం చిన ఉత్పత్తులు మరియు పేటెంట్



ఆవిష్కరణలతో నాణ్యతకు కొత్త ప్రమాణాలను సృష్టించింది. 5,000ం డీలర్లు మరియు 14 ప్రాంతీయ కార్యా లయాలతో విస్తృతమైన నెట్ వర్క్ ను ఏర్పరచుకుంది. ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు వద్ద తయారీ కేంద్రం "మేక్-ఇన్-ఇండియా ' దృష్టిని బలపరచింది. అదే సమయం లో సస్టెయినబుల్ డ్రై డైరెక్ట్ సిడెడ్ రైస్ ( ఎస్ డి ఎస్ ఆర్ ) సాం కేతికత, స్టబుల్ షేవర్ మరియు ఎలక్ట్రిక్ పరికరాల వం టి ఆవిష్క రణలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది.మేము ఒకే లక్ష్యం తో ప్రారంభిం చాము అత్యవసరంగా అవసరమైన రైతు లకు చవకైన మరియు సమర్థవంతమైన పరికరాలను అందించడం," అని కిసాన్ క్రాఫ్ట్ వ్యవస్థాపకుడు %ఃడ% చైర్మన్ శ్రీ రవీంద్ర అగర్వాల్ అన్నారు." భవిష్యత్తులో భారతదేశాన్ని చిన్న వ్యవసాయ పరికరాల గ్లోబల్ హబ్ గా మలచడం, ప్రపం చ స్థాయి పరికరాలను తయారు చేయడం మరియు భారత్ ప్రపంచం లోని టాప్ 20 పంటలకు ఎండ్-టు-ఎండ్ మెకానైజేషన్ సొల్యూషన్ లను అందించడం మా దృష్టి."కిసాన్ క్రాఫ్ట్ ప్రభావం వ్యవసాయ ఉత్పాదకతకు మించి గ్రామీణ సామాజిక- ఆర్థిక నిర్మాణం పై విస్తరించింది. చిన్న మరియు సరిహద్దు రైతులకు ఆధునిక పరికరాల యా జమాన్యం, ఆపరేషన్ మరియు వాణిజ్య వినియోగానికి అవకాశాలను కల్పిం చడం ద్వారా ఆదాయ సృష్టికి కొత్త మార్గాలను తెరిచింది. కంపెనీ యొక్క మెకానిక్ శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ వ్యాపార శక్తిని ప్రోత్సహిం చాయి మరియు స్థానిక సేవా నెట్ వర్క్ లను సృష్టించాయి. ఒక సీజన్ లోనే పెట్టుబడి తిరిగి వచ్చే చవకైన పరికరాలు రైతు ల లాభదాయకతను పెంచాయి. అదనంగా, పరికరాల అద్దె వ్య వస్థ (రెంటల్ ఎకోసిస్టమ్) గ్రామీణ ఆదాయం మరియు వనరుల సమర్థ వినియోగాన్ని పెంచింది.

కంపెనీ లక్ష్యం 50 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతులను విస్తరించడం మరియు చిన్న వ్యవసాయ పరికరాల రంగం లో గ్లోబల్ బ్రాండ్ గా స్థిరపడటం భారతదేశం లోని టాప్ 20 పంటలకు ఉదాహరణకు ధాన్యం గోధుమ, మక్కజొన్న ఎండ్ టు ఎండ్ మెకానైజేషన్ పరిష్కా రాలను అం దిం చడం మరియు విత్తనాల విభాగాన్ని మరింత బలోపేతం చేయడం ప్రధాన ప్రాధాన్య తలలో ఉన్నాయి. సమీప భవిష్యత్తులో కంపెనీ స్వదేశీ బ్యాటరీ ఆధారిత వీడర్ ను విడుదల చేయబోతోంది, ఇది సుస్థిర యంత్రీకరణను మరింత ప్రోత్సహిస్తుంది.భవిష్యత్ ప్రాధాన్యతలలో అభివృద్ధి చెందని గ్రామీణ మార్కెట్లలో పంపిణీ నెట్ వర్క్ ను విస్తరిం చడం, మెకానిక్ లు, ఆపరేటర్లు మరియు రైతుల కోసం శిక్షణ కార్యక్రమాలను బలోపేతం చేయ డం, స్థానిక పంటలు, నేల మరియు వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా ప్రాం తీయ పరికరాలను ప్రవేశపెట్టడం ఉన్నాయి. అదేవిధంగా, కంపెనీ డిజిటల్ పరికరాలను ఉపయోగించి రైతుల భాగస్వామ్యాన్ని పెంచుతోంది. దీని ద్వారా మొబైల్ ఆధారిత సలహాలు, సేవ షెడ్యూ లింగ్ మరియు వీడి భాగాల అందుబాటు సులభతరం అవుతుం ది.

# ప్రశాంత్‌నగర్ సబ్‌స్టేషన్ అప్‌గ్రేడ్
## విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** ప్రశాంత్‌నగర్ ఐడిఏ, రాజీవ్‌గాంధీ నగర్, శ్రీశ్రీనగర్ తదితర కాలనీల ప్రజలు ఇబ్బంది పెట్టిన విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు ముగింపు లభించింది. టిజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ ప్రత్యేక చొరవతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన సబ్‌స్టేషన్ అప్‌గ్రేడ్ పనులు సోమవారం ముగిశాయి. ఉన్నతాధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రశాంత్‌నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 16 ఎంవీఏ సామర్థ్యం గల ఆధునిక ట్రాన్స్‌ఫార్మర్‌ను కొత్తగా ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంత పరిధిలోని వేలాది కుటుంబాలు, వాణిజ్య సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన పవర్ సప్లై అందనున్నదని డీఈ బోయిన్పల్లి గోపాలరావు తెలిపారు. సబ్‌స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్ఈ సికింద్రాబాద్ గోపయ్య, ఎస్ఈ స్కాడా సర్కిల్ దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్‌బాబు, డీఈ లైన్స్, డీఈ ఎంఆర్టీతో పాటు ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు,



ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. విద్యుత్ సమస్యలతో ఇన్నేళ్లుగా సతమతమవుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుంది. ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక మైలురాయని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమష్టి పోరు

- టీడబ్ల్యూజేఎఫ్‌ను బలోపేతం చేయండి
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** ఘనంగాకొమురంభీం-ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ కొమురంభీం ఆసీఫాబాద్, రాష్ట్రంలో జర్నలిస్టులకు అండగా నిలిచే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజే)ను బలోపేతం చేయడంద్వారా జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. సోమవారం కాగజ్ నగర్ లోని త్రిశూల్ పహాడ్ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు. అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ సంఘం బలపడుతుందని, ఈ నేపథ్యంలో కొందరు అవగాహన లోపంతో ఫెడరేషన్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే.. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు. జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కొమురంభీం,ఆసీఫాబాద్ జిల్లాలో మరంత సభ్యత్వం పెంచి సంఘాన్ని బలమైన శక్తిగా తయారు చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని సీనియర్ జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్లు వేస్తూ కాలయాపన చేస్తున్నదని, ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ మహాసభలో ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

లిజిల్లా నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా వొడ్నాల వెంకన్న(సూర్య), ఉపాధ్యక్షులుగా ఫయాజ్(మున్సిఫ్), తెలివార్ మోహన్ (సూర్య ), హర్షద్ అలీ (చార్మినార్ ఎక్స్ ప్రెస్), జిల్లా కార్యదర్శిగా వంగరి ప్రవీణ్ (ప్రజా జ్యోతి), సంయుక్త కార్యదర్శులుగా కడారి శ్రీనివాస్ (ఒమేగా న్యూస్ ), తాజ్ ఖాన్ (సూర్య ), ఇంద్రసేన్ (తెహల్కా పవర్ ), కోశాధికారి గా అన్నబోయిన రాజు (నంది ధాత్రిక ), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేహరాజ్ హుస్సేన్ (హన్స్ ఇండియా), ఏ.నగేష్ (క్యూ న్యూస్ ), నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఈర్ల సునీల్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** నాచారం కాంగ్రెస్ పార్టీ,ఎస్ ఎస్ ఎస్ యువసేన అద్వర్యం లో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకూడదని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం,వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలని పూజించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ,నాచారం మహంకాళి దేవస్థానం చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి ,మామిడాల సంతోష్ రెడ్డి,మామిడాల రాజీ రెడ్డి నెమలికొండ సునీల్ రెడ్డి ,సేవాదళ్ వెంకటేష్,బాల్ రాజ్, ఫిరోజ్, అజీమ్, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, ఉదయ్, సాయి ప్రసాద్ రెడ్డి, అక్షంత్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద, ఘనంగా అన్న ప్రసాద వితరణ






**శామీర్‌పేట, ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్‌పేటకు చెందిన కీ.శే.గుల్యాగారి అంజనేయులు గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భార్య గుల్యాగారి సక్కుబాయి, కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి మంగళవారం ఆలయం వద్ద నిర్వహించే అన్నదానానికి దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అన్నదాతలకు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు

## మట్టి వినాయకుడి తయారీలో ఆదర్శంగా అనిల్ కుమార్

- పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీ
- అనిల్ కుమార్ మాకు గర్వకారణం అంటున్న తోటి స్నేహితులు





**శామీర్‌పేట, ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి) :** పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల తయారీలో ఎం.అనిల్ కుమార్ ఆదర్శంగా నిలుస్తున్నారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీ శామీర్‌పేట మండలం ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన ఎం.అనిల్ కుమార్ ప్రతి ఏటా వినాయక చవితికి స్వయంగా మట్టి విగ్రహాన్ని తయారు చేసి మండపం ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించకుండా పూర్తిగా సహజ మట్టి, సహజ వర్ణాలతోనే విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ విధానం వల్ల పర్యావరణానికి హాని కలగకుండా నీటి వనరులు కూడా రక్షించబడుతున్నాయని అంటున్నారు అనిల్. ప్రతి సంవత్సరం ఈ సత్సంకల్పాన్ని కొనసాగిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆయన గ్రామ యువతకు స్ఫూర్తిదాయకుడిగా నిలుస్తున్నారు. ఇలాంటి మంచి ఆలోచనతో పండుగ జరుపుతున్న అనిల్ కుమార్ మాకు గర్వకారణమని తోటి స్నేహితులు, గ్రామస్థులు అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యతగా గుర్తించి పండుగలను సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని అనిల్ కోరారు.

## గణేష్ మండపాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ పరిధిలో చిత్తరమ్మ దేవి నగర్ లో సాంబశివ యూత్ గణేష్ మండపం ప్రారంభించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, బుజ్జి ,భాస్కర్ రెడ్డి ,సంతోష్ కుమార్, ప్రవీణ్ ,వీరభద్ర, సతీష్ కుమార్, వినోద్ కుమార్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీధర్, బాలరాజ్, రాజు, భవాని నగర్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, వికాస్ స్కూల్



శ్రీకాంత్ తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించండి: కార్పొరేటర్ షేక్ మక్బూల్

**ఖమ్మం, నవభూమి ఆగస్టు 26:** వినాయక చవితి పురస్కరించుకొని మట్టి వినాయకుని ప్రతిమలకు పూజలు చేసి పర్యావరణం పరిరక్షణకు పాటుపడాలని 23వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సూచించారు. మంగళవారం ఖమ్మం నగరం 23వ డివిజన్లో మట్టి వినాయక ప్రతిమలను ముస్తఫా నగర్ శాంతినగర్ విద్యానగర్ ప్రాంతాలలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం మట్టి వినాయకుడి ప్రతిమలను పూజించాలని సూచించారు. ప్రజలందరికీ గణనాథుని యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

# కాగితాల మీదే నిధులు ఖర్చు ఏది ?

- ఎస్టీలకు అన్యాయం చేస్తే ఊపేక్షించం
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** ఎస్టీ ల ప్రత్యేక అభివృద్ధి నిధులు కాగితాల మీద కోట్ల లో చూపెడుతు ఖర్చు నామ మాత్రం గా చేస్తున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అన్నారు.నిధులు ఖర్చు చేయకపోతే తరతరాలుగా వెనుకబాటుకు గురైన గిరిజనుల కు సంక్షేమం,అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. మంగళవారం నాడు హైదరాబాదు డివిఎస్ ఎస్ భవన్ లో గిరిజన అభివృద్ధి నిధి పై సమీక్ష నిర్వహించారు. నొడల్ ఏజెన్సీ సమావేశాలు జరుగుతున్నాయా అని అరా తీశారు. మార్చిలో జరిగనదని అధికారులు సమాధానం ఇవ్వగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఎందుకు పిలవడం లేదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15232 వేల కోట్ల ను కేటాయించగా కేవలం 10400 వేల కోట్ల ను ఖర్చు చేశారన్నారు.గిరిజిన శాఖ నిధులు మొత్తం ఖర్చు చేస్తుందని అడిషనల్ డైరక్టరు సమాధానం ఇవ్వగా గిరిజన శాఖ కు కేటాయించిన 3025 వేల కోట్ల ను కేటాయించగా కేవలం 1728 కోట్ల ను ఖర్చు చేశారని చైర్మన్ ఎదురు ప్రశ్నించగా అధికారుల నుండి సమాధానం రాక మౌనంగా వున్నారు.ఉద్యోగుల నియమాకలు, బదిలీలు, ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయం చేస్తే ఉపెక్షించమన్నారు. ఇంజనిరింగ్ శాఖ,గురుకులాలు,హస్టళ్ళు, అటవి హక్కుల చట్టం,ట్రైకార్,జిసిసి తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖలను నిధులు ఇవ్వకుండా బలహీనంగా మార్చారని ప్రభుత్వ విధానాల మార్పు కు ప్రయత్నం చెస్తున్నామన్నారు. గిరిజన శాఖ ఇంజనీరింగ్ శాఖలో ప్రమోషన్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కమిషన్ నివేదించాలని కోరగా వివరాలు అందజేస్తే సియం కు లెటర్ రాస్తానని కమిషన్ చైర్మన్ హామి ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు నీలా దేవి,రాము బాబు నాయక్ ,కొంకటి లక్ష్మినారాయణ, రేణికుంట ప్రవీణ్, జిల్లా శంకర్,గిరిజిన సంక్షేమ శాఖ ఇన్ చార్జి ముఖ్య కార్యదర్శి అలగు వర్షిణి,కమిషనర్ సితాలక్ష్మి ,సామాజిక కార్యకర్త పి.శంకర్,గిరిజన సంక్షేమ శాఖ ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.





## చర్లపల్లి లోకమాత కాలనీ అసోసియేషన్ ఆఫీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో లోకమాత కాలనీ అసోసియేషన్ ఆఫీస్ రూమ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి తమకు ముఖ్య లక్ష్యమని, ప్రతి కుటుంబం సౌకర్యవంతమైన వాతావరణంలో నివసించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి తక్షణ పరిష్కారం కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలను క్రమంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.కాలనీలో వీధి లైట్లు, రోడ్లు, నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారానికి త్వరితగతిన అధికారులను ఆదేశిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకం కావడానికి ఇలాంటి సంఘాల ఆఫీసులు వేదికలుగా మారతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్థానిక నాయకులు హామీ ఇచ్చారు.

## ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరపున చరిత్ర సృష్టించిన తెలంగాణ అమ్మాయి చికితను ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించడంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న తెలంగాణ బిడ్డ చికత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చికిత నిలిచింది దేశానికి రాష్ట్రానికి గర్వకారణమని భట్టి విక్రమార్క అన్నారు. 20 ఏళ్ల ఈ యువ ఆర్చర్ టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించింది. అంతర్జాతీయ వేదికలపైన భవిష్యత్తులో సైతం చికిత ఇలాంటి అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలి

**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గణేష్ మండపాలకు ఉచిత కరెంటును అందించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగినదని కాంగ్రెస్ పార్టీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ - గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహకులు వినాయక నవ రాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు.

## ఆంధ్ర మహిళా సభ దుర్గాబాయి దేశ్‌ముఖ్ వికలాంగుల

## వృత్తి శిక్షణ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన చైల్డ్ రైట్స్ కమిషన్

- మానసిక వికలాంగుల కోసం ఒక ప్రత్యేక పాఠశాల వినికిడి వికలాంగుల కోసం ఒక ప్రత్యేక పాఠశాల, వికలాంగులకు విద్య పునరావాసం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** జీవనోపాధి కోసం నైపుణ్యాలను అందించే లక్ష్యంతో ఈ కేంద్రం వృత్తి శిక్షణను విద్యావేత్తలకు ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణా కోర్సులను కూడా అందిస్తుంది దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆంధ్ర మహిళా సభ. ఆంధ్ర మహిళా సభ దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాల నిర్వహిస్తున్న తీరును అలాగే అక్కడ విద్యాభోదనను అక్కడి ఉద్యోగులతో అడిగి తెలుసుకున్నారు .వారు మానసిక వికలాంగ పిల్లల లకు భోదిస్తున్న తీరును అభినందించారు .అలాగే అక్కడి పిల్లలో వారి చదువు గురించి ఇతర యాక్టివిటీలా గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు కమిషన్ సభ్యులు . ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి , కమిషన్ సభ్యులు శ్రీ వచన్ కుమార్ , శ్రీమతి వందన గౌడ్ , శ్రీమతి చందన శ్రీమతి అపర్ణ , శ్రీమతి సరిత , శ్రీమతి ప్రేమలత అగర్వాల్ . ఆంధ్ర మహిళా సభ ప్రిన్సిపాల్ ,ఉద్యోగులు పాల్గొన్నారు

పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు రూపుమాపడానికి సంకల్ప ఫౌండేషన్(రోజీ సంకల్ప ఫౌండేషన్ డైరక్టర్ ) ఆధ్వర్యంలో

ఒటిటి సోషల్ మీడియా పిల్లలపై ప్రభావం - అనే అంశాలపై పోస్టర్ ఆవిషరించిన చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి , కమిషన్ సభ్యులు వచన్ కుమార్ , శ్రీమతి వందన గౌడ్ , శ్రీమతి చందన , శ్రీమతి అపర్ణ , శ్రీమతి సరిత , శ్రీమతి ప్రేమలత అగర్వాల్ .

ఈ కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేసం . ఈ కార్యక్రమాన్ని సేక్తేమ్బర్ మొదటి వారంలో నిర్వహిస్తున్నట్లు సంకల్ప ఫౌండేషన్ సభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమానికి కమిషన్ నుండి చైర్ పర్సన్ మరియు సభ్యులకు ఆహ్వానం అందించారు.

1. తల్లిదండ్రుల బాధ్యతలు :
2. సామాజిక బాధ్యత :
3. కమిటీ బాధ్యతలు 4. పౌర సమాజ బాధ్యతలు: ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ నుండి త్రిమూర్తులు ,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

## తెలంగాణ కాలుష్య మండలి సౌజన్యంతో మట్టి గణపతుల వితరణ

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి),** మట్టి గణపతిని పూజించిపర్యావరణాన్నిపరిరక్షించాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రజలకు సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లో మంగళవారం ఉచిత మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యం తో కలుషితం అయిపోతున్నాయని వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు ఇతర కెమికల్స్ తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన జలం మరింత కలుషితమయ్యే ప్రమాదం నెలకొని ఉందని, దానికోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందరికి ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, జగదీష్, కోటేశ్వరరావు, గడ్డం గోవర్ధన్ రావు, సూర్యనారాయణ, జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజెందర్ సిబ్బంది రాకేష్, కిరణ్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

### తూంకుంట మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లకు సూచనలు ఇచ్చిన కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి



**శామీర్‌పేట, ఆగస్టు 26 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట పురాలక సంఘ కార్యాలయంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై పురపాలక సంఘ కార్యాలయ వార్డు ఆఫీసర్లతో కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి సమీక్షా సమావేశం నిర్వహించి సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి (ఈకో ఫ్రెండ్లీ) మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి పురపాలక సంఘ ప్రజలకు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె కోరారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- కాలం చెల్లిన మందులను వినియోగించకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలి
- ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి , ఆగస్టు 26 :** సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. మన చౌదరి వైద్యాధికాలకు సూచించారు. మంగళవారం అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, ల్యాబరేటరీ, లేబర్ గదిని, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఇమ్యూనిజేషన్ ప్రక్రియను వైద్యాదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంన్నందున ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాల అందించేందుకు ప్ర త్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే రోగులు అందిస్తున్న మందులను వాడేవిదంగా ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షింస్తూ, వాటిపై అవగహన కల్పించాలని తెలిపారు. ఫీవర్ సర్వే నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకుంటూ, ఫీవర్ సర్వేను వేగవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వైద్యాధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. వివిధ విభాగాలకు చెందిని మందులను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటూ కాలం చెల్లిన మందులను వినియోగించకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులతోపాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి, డా. శైలజ, డిప్యూటి తహశీల్దార్ వృధ్వీ, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కుల పంపిణీ

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు మంగళవారం మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా అందజేశారు. అల్వాల్ డివిజన్‌కు చెందిన భగీరథ్ రూ.40,500, వెంకటాపురం డివిజన్‌కు తిరుపతి 60,000, జగదీశ్వర్ రాజారాం రూ.16,500 ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల హక్కుల కమిషన్ సందర్శన అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ , నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** హైదరాబాద్ – నల్లాకుంట ఎ తేదీ: 26.08.2026 చైల్డ్ రైట్స్ కమిషన్ దుర్గా బాయి దేశ్ముఖ్ వృత్తి శిక్షణ మరియు పునరావాస కేంద్రాన్ని ఆంధ్ర మహీలా సభ చేత నిర్వహించబడుతోంది.

ఈ కేంద్రం విభిన్నమైన వ్యక్తులకు విద్య పునరావాస సేవలను అందిస్తుంది: మేధో వైకల్యాలున్న పిల్లలకు ప్రత్యేక పాఠశాల వినికిడి లోపం ఉన్న పిల్లల కోసం ఒక ప్రత్యేక పాఠశాల జీవనోపాధి అవకాశాలను అందించే లక్ష్యంతో, ఈ రంగంలో అధ్యాపకుల కోసం ఈ కేంద్రం వృత్తి శిక్షణ ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను కూడా అందిస్తుంది. కమిషన్ సభ్యులు సిబ్బందితో సంభాషించారు పాఠశాలలు ఎలా నడుపుతున్నాయో విద్య పద్ధతులు అందించిన విధానం గురించి ఆరా తీశారు. వారు మానసిక సవాలు చేసిన పిల్లలకు బోధనా విధానాన్ని అభినందించారు విద్యార్థులతో వారి అధ్యయనాలు ఇతర కార్యకలాపాలను అర్థం చేసుకోవడానికి నిమగ్నమయ్యారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:** శ్రీమతి కోథకోటా సీతా దయాకర్ రెడ్డి, చైర్‌పర్సన్, చైల్డ్ రైట్స్ కమిషన్,

**కమిషన్ సభ్యులు:** మిస్టర్ వాచన్ కుమార్, శ్రీమతి వందన గౌడ్, శ్రీమతి చందానా, శ్రీమతి అపర్ణ, శ్రీమతి సరిత, శ్రీమతి ప్రీమోలాథ అగర్వాల్, ఆంధ్ర మహీలా సభ ప్రిన్సిపాల్, సిబ్బంది కూడా హాజరయ్యారు.

హైదరాబాద్ – మధురా నగర్ ఎ తేదీ: 26.08.2026

పిల్లలపై అవగాహన దారుణాలను అరికట్టడానికి, ఈ అంశంపై సంకల్ప ఫౌండేషన్ (డైరెక్టర్: మిసెస్ రోజీ) నాయకత్వంలో పిల్లల హక్కుల కమిషన్ ఒక పోస్టర్‌ను ఆవిష్కరించింది:

"పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం" పోస్టర్ ప్రయోగానికి హాజరయ్యారు:

శ్రీమతి కోథకోటా సీతా దయాకర్ రెడ్డి, చైర్‌పర్సన్, చైల్డ్ రైట్స్ కమిషన్

కమిషన్ సభ్యులు: మిస్టర్ వాచన్ కుమార్ శ్రీమతి వందన గౌడ్ శ్రీమతి ?

## రాజకీయ పార్టీలకతీతంగా మానవత్వం చూపిన మైనంపల్లి హనుమంత్ రావు

- బాధితులకు 50 వేల ఆర్థిక సహాయం అందజేత

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ భారత్ నగర్‌కు చెందిన సందపగా రమేష్ , మచ్చ బొల్లారంలో భారతీయ జనతా పార్టీ ఎస్. సి. మోర్చా జనరల్ సెక్రటరీగా పని చేస్తున్నారు. ఆయనకు న్యూరో సమస్యలు రావడంతో ఆగస్టు 7వ తేదీన నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, 12వ తేదీ వరకు పూర్తిగా డిశ్చార్జ్ అయ్యేందుకు కావలసిన నిధులు లేకపోవడంతో తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆసుపత్రిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ విషయం ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ మరియు 133 వ డివిజన్ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ కలిసి మైనంపల్లి హనుమంత్ రావు దృష్టికి తీసుకెళ్లగా, మానవత్వంతో ముందుకు వచ్చి రమేష్ కుమార్తెకు మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ ద్వారా ?50,000/- సహాయం అందజేశారు. అలాగే నిమ్స్ సూపరింటెండెంట్ సత్య నారాయణ తో మాట్లాడి తగినన్ని కన్సెషన్ ఇవ్వాలని కోరారు. మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్దం మోహన్ రెడ్డి స్వయంగా నిమ్స్ కి వెళ్లి సూపరిండెంట్ తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌకూర్ జనప్రియకు చెందిన పెద్దలు శ్రీనివాస్ రావు , భువన్ జ , కె.మోహంతి , రాజేందర్ శర్మ , పంకజ్ త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సహాయానికి సహకరించిన మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## గంజాయి కేసులో ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్: ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి

**ఖమ్మం క్రైం, నవభూమి ఆగస్టు 25 :** గంజాయిని రవాణా చేస్తూ పట్టబడిన ఇద్దరు నిందుతులపై కూసుమంచి పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మందపల్లి గ్రామము చిన్నకోడూరు మండలం సిద్ధిపేట జిల్లాకు చెందిన పల్లపు రఘు ప్రస్తుతం బుద్ధనగర్, బోడుప్పల్, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు అతనితోపాటు వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా చెందిన మహమ్మద్ ఖాజా పాషాలు 2025 ఫిబ్రవరి 24న రాత్రి చేగొమ్మ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా కూసుమంచి వైపు నుండి అనుమానస్పదంగా వస్తున్న కారులో తనిఖీ చేయగా 89లక్షల విలువ గలసుమారు 179కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి అరెస్టు రిమాండ్ తరలించారు.

# మట్టి వినాయకుని పూజించాలి: ఐఅండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26 : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని సమాచార పౌరసంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్.ప్రియాంక సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో సుమారు 150 మట్టి వినాయక విగ్రహాలను జర్నలిస్టు సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరగకుండా మట్టి వినాయకులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రజలకు వినాయక చవితి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు కె. వెంకటరమణ, సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు గంగుల,జోగులతో కలిసి బాసర మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రానికి రూ.10 లక్షల చెక్కు అందజేత





హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జోగు రామన్నలతో కలిసి చదువుల తల్లి సరస్వతి అమ్మ వారు కొలువైన బాసరలో మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రానికి రూ. 10లక్షల చెక్కు అందించారు.నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈ సత్రాన్ని నెలకొల్పారు.మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్, ప్రముఖులు డాక్టర్ కిరణ్ కొమ్మెవార్ ,పిప్పర కృష్ణ, సిద్ధంవార్ వివేకానంద, మంద లింగన్న,కోర్వ శ్యామ్,తోట రాము,చిమ్మన్ పోశెట్టి, వెన్నెల అనిల్ తదితరులు మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లతో సమావేశమయ్యారు.ఆ తర్వాత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మాజీ మంత్రి జోగు రామన్నలతో కలిసి రూ.10 లక్షల చెక్కును నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ చైర్మన్ రోళ్ల రమేష్ కు సంఘం ప్రముఖుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ రవిచంద్ర, కమలాకర్ లను శాలువాలతో సత్కరించారు

# పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1ని విజయవంతం చేద్దాం







హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 : ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ హైదరాబాద్ జిల్లా తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ చైర్మన్ కె.శ్రీకాంత్ , కన్వీనర్ శ్రీ గండూరి వెంకట్ గారు మరియు ఉద్యోగ జేఏసీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ శ్రీ విక్రమ్ కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణ యాదవ్ , టి జి ఓ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ టి జి ఓ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, టియన్జీవో సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు, టియన్జీవో యూనియన్ హైద్రాబాద్ నగర శాఖ కార్యదర్శి పంతులు హరిక్రిష్ణ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్ కార్యాలయంలో సిబ్బందితో గోడ పత్రికను ఆవిష్కరించారు. పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ 1 ఒకటో తారీకు లలిత కళాతోరణం నందు జరుగు నిరసన సభకు నల్ల రంగు వస్త్రాలు ధరించి తమ హక్కుల సాధనకై ఐక్యతతో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో అమరేందర్, రాజు, వేణుమాధవ్, నరసింహా చారి, నందిని, కవిత, బెరిల్, నగేశ్ మొదలగు వారు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో టి.జి.వో హైద్రాబాద్ జిల్లా టిజిఓ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ క్రొత్త విద్యా సాగర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ హైదరాబాద్, సిటీ యూనిట్ అధికారులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ

■ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపు

కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. 124వ డివిజన్‌లోని ఆల్విన్ కాలనీ, జలకన్య సెంటర్ వద్ద సంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని, కాలుష్యాన్ని నివారించడానికి మట్టి వినాయకులను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావుతో పాటు శ్రీకాంత్, సాయి, ప్రభాకర్, శ్రీనివాస్, సురభి రమేష్ రావు, రాజు, సాయి, మధు, మున్నీర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై వారు ప్రజలకు అవగాహన కల్పించారు.




# గిరిజన సంక్షేమ శాఖతో ఎస్సీ ఎస్టీ కమిషన్ సమావేశం

■ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత

■ మొదటిసారి గిరిజన సంక్షేమశాఖతో సమావేశం కావడం పట్ల

■ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

■ సంతోషం వ్యక్తం చేసిన చైర్మన్



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్లో ఉన్న గిరిజన సంక్షేమశాఖలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రివర్యులుగా శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రావడం సంతోషమని, ఇక మీదట ఈ వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ఆశించిన విధంగా జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు గురుకులాల విద్య, విద్యార్థి వసతులకు సంబంధించి ఇచ్చిన రివ్యూ రిపోర్ట్ మేరకు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకున్నారని, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అయితే గత ప్రభుత్వం హయాం నుంచి ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు మాత్రం ఎస్టీల సంక్షేమం కోసం ఆయా సంవత్సరాలలోనే ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయి. కాబట్టి వాటిని ఆయా కేటాయించిన సంవత్సరాలలోనే ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్టీ ఉద్యోగులకు ఉద్యోగాలలో ప్రమోషన్లు సకాలంలో వచ్చేలా రోస్టర్ విధానాన్ని పటిష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో మరో అతిథిగా పాల్గొన్న ట్రైకార్ ఛైర్మన్ శ్రీ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కార్పొరేషన్లూ కొంత నిర్వీర్యమైనాయని, ఈ విషయంలో ప్రభుత్వ సహకారంఆయా కార్పొరేషన్లకు అవసరమన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి ఇప్పటికే కొన్ని విధానపరమైన నిర్ణయాలను తీసుకోగలిగామ అన్నారు. ఇక మీదట ఎస్సీ ఎస్టీ కమీషన్ ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు. సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు శ్రీమతి కుర్రం నీలాదేవి, శ్రీ రాంబాబు నాయక్, శ్రీ కొంకటి లక్ష్మీనారాయణ, శ్రీ జిల్లశంకర్, శ్రీ రేణికుంట్ల ప్రవీణ్ పాల్గొని గిరిజన సంక్షేమ అధికారులను ఆయా విషయాలపై డేటా, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కమీషన్కు గిరిజన సంక్షేమ కార్యదర్శికమ్ కమీషనర్ డా. వి. ఎస్. అలగు వర్షిణి తొలుత గిరిజన సంక్షేమానికి సంబంధించిన డేటాను, విశేషాలను అందించగా, అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డి ముగింపు వాక్యాలు పలికారు. ఎస్టీ గురుకులం కార్యదర్శి శ్రీమతి సీతాలక్ష్మి, ఇతర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు గిరిజన విద్య, ఇంజనీరింగ్, ట్రైకార్, జీసీసీ విషయమై వివరాలు అందించగా గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ సంచాలకులు డా.వి. సముజ్వల అతిథిలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుంది

- విద్యాశాఖకు నిధులు కేటాయించాలి: ఏబీవీపీ డిమాండ్
- గాంధీ విగ్రహం వద్ద నిరసన



**మేడ్చల్- ఆగస్టు 26:(, నవభూమి ప్రతినిధి )-** కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి,)విద్యా రంగానికి నిధులు కేటాయించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, మేడ్చల్ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ లోని స్వామి వివేకనంద విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకోసం నిధులు కేటాయించకపోవడం శోచనీయమని, విద్యాశాఖ కు మంత్రి లేకపోవడం దురదృష్టకరమని ఆరోపించారు. ఎన్నికల ముందు ఒక మాట మాట్లాడి ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందని ఆరోపించారు.ఇలా మాయమాటలు చెప్పే ఈ ప్రభుత్వానికి రాష్ట్రని పరిపాలించేనైతికహక్కుకోల్పోయిందన్నారు.ఇదే కాకుండా మేడ్చల్ లో గత 15 సంవత్సరాలు గా డిగ్రీ కళాశాల కావాలని కోరిన స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆయన విద్యాసంస్థల వ్యాపారంలో పడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విషయాన్ని మర్చిపోయారని దుయ్యబట్టారు. మేడ్చల్ లో డిగ్రీ కళాశాల ను మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులుహర్షిత్,పార్థసారథి,నగర సంయుక్తకార్యదర్శులుగౌతమ్,మనోజ్,తదితరులు ,పాల్గొన్నారు.

# 120 కాలనీలోని ప్రభుత్వ స్థలాలు స్వాహా


- నిద్రమత్తుతో రెవెన్యూ అధికారులు
- మండల కార్యాలయానికి కూతవేటు దూరంలోని 120కాలనీలో రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో రోజుగా అక్రమ నిర్మాణాలు
- సెలవు దినాలు వచ్చాయంటే భూబకాసురులకు పండుగ
- రెవెన్యూ అధికారులు అందినంత దండుకొని వదిలేస్తున్నారు
- కాలనీలో విఆర్ఏలేదే హవా
- అక్రమ నిర్మాణాలను చూసిచూడనట్టు దాటివేత

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 6:(నవభూప్రతినిధి)** డిపోచంపల్లి పరిధిలోని 120కాలనీలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యారనీ విమర్శలు వస్తున్నాయి. ఇది అంతా రెవెన్యూ అధికారులు - ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వం భూమి మాత్రమైనా విషయం తెలిసిందే.రెవెన్యూ అధికారులు వస్తుంటారు పోతుంటార్ 120 కాలనీ అంటే పండిన పంట,వారిని అడిగే నాథుడే లేడు,. భూబకాసురులు కిందిస్థాయి అధికారులు మ్యామ్యాలు అందిస్థు, వారి పనివారు చేస్తే, లక్షల రూపాయలు దండుకుంటున్నారనీ విమర్శలు వినిపిస్తున్నాయి. భూబకాసురులు 58,పట్టాలు, మరో వైపు 59,జీవోకింద్ర కట్టామని చూపిస్తూ వారి వాటా కిస్థు, నిర్మాణాలు చేస్తున్నా విషయం తెలిసిందే. 120కాలనీ పరిధిలోని 120కాలనీ,రాజ్ బస్తీ, డాక్టర్ బస్తీ, చంద్రశేఖం ˇనగర్సాయిపూజకాలనీ, మదర్ బాయివేచ్చర్, రాజశేఖర్ కాలనీబస్తీలు వెలిసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ స్థలంలో అక్రమనిర్మాణాలుజరుగుతున్నాయన్నా సమాచారం వేస్తే,తప్ప, రెవెన్యూ అధికారులు కింద్రిస్థాయి సిబ్బంది చూసిన దాఖాలాలు లేవు,ఇప్పిటికైనా భూబకాసులను కట్టడి చేయకపోతే ప్రభుత్వం స్థలం కన్పించకుండా పోకతప్పద్. కాలనీ మాత్రం ఓ సముద్రం మారిపోయింది. ప్రభుత్వ స్థలాలో బహుళస్థుల భవనాలు నిర్మాణాలు జరుగుతున్నా, మున్సిపల్ నుంచి అనుమతులు లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రాకుండా పోతున్నా విషయం తెలిసిందే. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలకుఅడ్డుకట్టవేయాల్సిందేనంటున్నారు














## ఎంపీ వద్దిరాజుకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 26 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ఆయన సిబ్బంది వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి సందర్భంగా ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సిబ్బంది బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసం వద్ద నవరాత్రోత్సవాలు ఘనంగా జరపాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా వీఆర్సీ యూత్ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముకుంద అనిల్ పటేల్,మల్యాల శేఖర్,ముడ్డంగుల కృష్ణ,గుగులోతు నవీన్,యరగాని పృథ్వీ,అనంతుల శ్రీనివాస్,ధూదిగామ సాత్విక్ తదితరులు ఎంపీ రవిచంద్రను సోమవారం కలిశారు.ఈ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా గణనాథునికి జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రను వారు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వారికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## నగర పోలీస్ కమిషనర్ సి. వి. ఆనంద్‌ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం: జై గణేశ భక్తి సమితి తెలంగాణ రాష్ట్రం,పోస్టర్ ఆవిష్కరణ



**ఖైరతాబాద్ ఆగస్టు 26( నవభూమి ప్రతినిధి)-** నగర పోలీస్ కమిషనర్ సి. వి. ఆనంద్ గారిని కలిసి శాల్వతో సత్కరించి పుష్ప గుచ్చం ఇచ్చి అనంతరం జై గణేశ భక్తి సమితి తెలంగాణ రాష్ట్రం,పోస్టర్ ను ఆవిష్కరించారు, ఈ నెల 27 న వినాయక చవితి సందర్భంగా, శోభా యాత్ర వరకు పోలీస్ శాఖ తో పాటు జి హెచ్ ఎం సి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ తో పాటు వివిధ శాఖల అధికారులు మా సమస్త పనిచేస్తుందిమండపాల వద్ద ఉచిత విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తు వివిధ అంశాలు పై సి. పి గారు తో చర్చించాం వినతి పత్రం లో జై గణేశ భక్తి సమితి గురించి తెలియజేశాం ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ బుగ్గరపు దయానంద్ గుప్తా ఎం ఎల్ సి, జై గణేశ భక్తి సమితి, కె. ఎస్. ఆనంద్ రావు ,చైర్మన్, జై గణేశ భక్తి సమితి ,ఎ. జైన్ కుమార్ ప్రెసిడెంట్, జాతీయ వ్యస్థాపకులు జై గణేశ భక్తి సమితి శ్రీమతి పి.పద్మిని, ఎల్.రవి కాంత్, వి. భాను ప్రసాద్,ఎన్. శ్రవణ్ కుమార్, ఎం. సుజిత్.



## సూరారం కట్టమైసమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి రంజాన్ రతన్ కుమార్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, బాలానగర్ ఏసీపీ ట్రాఫిక్. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని కట్టమైసమ్మ చెరువు సూరారంలో జరుగుతున్న పనులను ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈ తిరుపతితో కలిసి గిరి ప్రసాద్ సంయుక్తంగా పరిశీలించారు

## సీపీఐ రాష్ట్ర కమిటీలో కుత్బుల్లాపూర్ నుంచి ముగ్గురికి చోటు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి,)** ఈ నెల 19నుండి 22 వరకు గాజులరామారం లో జరిగిన సిపిఐ 4 వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎన్నుకున్న నూతన కమిటీలో మననియోజకవర్గం నుండి ముగ్గురిని ఎన్నుకోవడం జరిగింది.అందులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఇ.ఉమా మహేష్,రాష్ట్ర సమితికి ఆహ్వాన సభ్యులుగా కే.ఏసురత్నం,కే స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ చంద్రమోహన్, కమిషనర్ చేతుల మీదుగా వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ

**కుత్బుల్లాపూర్ 26:(నవభూమి ప్రతినిధి)-** వినాయక చవితి పండగను పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా, కొంపల్లి పట్టణ ప్రజలకు , ఎస్ హెచ్ జీ గృపు సభ్యులకు మునిసిపల్ సిబ్బందికి కొంపల్లి పురపాలక సంఘ కార్యాలయములో కొంపల్లి మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎ.చంద్రమోహన్ కమిషనర్ శ్రీ ఎన్. కృష్ణారెడ్డి అధ్యక్షతన వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా. పంపిణి చేయడ జరిగింది.





# పేద ప్రజలపై అధికంగా ఆస్తిపన్ను భారం మోపితే సహించేది లేదు

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్
- భారీగా పెరిగిన ఆస్థిపన్నులు..పేదలతో కలిసి, ఎమ్మెల్యే, కార్పొరేటర్ కలిసి, కుత్బుల్లాపూర్ - గాజులరామరం సర్కిల్ కార్యాలయాల ముట్టడి
- అధిక పన్నులు విషయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు అధికారులతో వాగ్వివాదం







**కుత్బుల్లాపూర్- ఆగస్టు26:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గశాసనసభ్యులు శ్రీ కె.పి. వివేకానంద్ ఈ రోజు కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలుసుకుని, పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను రూపంలో ఆర్థిక భారాన్ని మోపవద్దని విజ్ఞప్తి చేశారు.జంట సర్కిళ్ల పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ వంటి బస్తీలు, స్లమ్ములు, 60 గజాల గృహవాసాలు ఉన్న పేదవారు నివసించే ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాల ఆస్తిపన్ను వసూళ్లు విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

ఎన్‌టిఆర్ నగర్ వంటి కాలనీల్లో ఇళ్లు చాలాకాలం క్రితమే నిర్మించబడ్డాయని, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న వారు పేద ప్రజలని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను పెనాల్టీల రూపంలో భారాన్ని మోపడం అన్యాయం అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకుని, అధిక ఆస్తిపన్ను మరియు పెనాల్టీలను మాఫీ చేయాలని డిప్యూటీ కమిషనర్‌లను ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ఈ సమస్యపై న్యాయం జరిగేలా జీ.హెచ్.ఎం.సి కమిషనర్ శ్రీ కర్ణన్ గారితో ఫోన్ ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మన్నే బాలేష్, సత్తి రెడ్డి, సిద్ధికి, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

### ఈనాడు గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో

# లోటస్ లాప్ విద్యార్థుల ప్రతిభావిహారం

**హైదరాబాద్, - ఆగస్టు 26: (నవభూమి ప్రతినిధి)-** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో, ఈనాడు గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తో కలిసి లిలి26 ఆగస్టు 2025 (మంగళవారం)న VIII, IX తరగతి విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీను నిర్వహించింది.

ఈ పోటీలో విద్యార్థులకు ప్రేరణాత్మకమైన రెండు అంశాలను ఇచ్చారు:

1. చంద్రయాన్ నుండి కృత్రిమ మేధస్సు వరకు: భారతదేశం శాస్త్ర సాంకేతిక ప్రస్థానం
2. నా పాత్ర - మెరుగైన భారతదేశ నిర్మాణంలో

ప్రతి విద్యార్థి ఉత్సాహంగా పాల్గొని, లోతైన ఆలోచనలతో, స్పష్టతతో, కొత్త కోణాలను ప్రతిబింబించే వ్యాసాలను సమర్పించారు.

మూల్యాంకన ప్రమాణాలు (మొత్తం: 25 మార్కులు):

అంశంపై స్పష్టత

వ్యాస నిర్మాణం, క్రమపద్ధతి భాష, పదసంపద వినియోగం

వ్యాకరణం, వర్ణదోషాలు, విరామచిహ్నాల సరియైన ఉపయోగం

సృజనాత్మకత, ప్రదర్శన శైలి

**పోటీ విజేతలు:**

మొదటి బహుమతి - కుమారి రాజ కుమారి (VIII తరగతి)

అంశం: చంద్రయాన్ నుండి కృత్రిమ మేధస్సు వరకు భారత ప్రస్థానం %-% అత్యుత్తమ ఆలోచనలతో ఆకట్టుకుంది. రెండవ బహుమతి - మాస్టర్ ఎం. సువిధ్ మనస్ రెడ్డి అంశం: చంద్రయాన్ నుండి కృత్రిమ మేధస్సు వరకు భారత ప్రస్థానం విశ్లేషణాత్మక దృష్టికోణంతో ఆకర్షించింది. మూడవ బహుమతి - మాస్టర్ రాజ మోసెస్ అంశం: నా పాత్ర - మెరుగైన భారతదేశ నిర్మాణంలో - ప్రేరణాత్మక సందేశంతో అందరినీ ఆకట్టుకున్నాడు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ విద్యారత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు విజేతలను అభినందిస్తూ, ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉందని, భవిష్యత్తుపై అవగాహనతో ముందుకు సాగే శక్తి ఉందని చెప్పారు. ఈ చిన్నారులు రేపటి దీపస్తంభాలు అవుతూ, సుజన సమాజాన్ని నిర్మిస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే వేదికలను కొనసాగిస్తోంది.






## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మట్టి గణపతులను వాడాలి




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 26:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో, పాఠశాల మేనేజ్మెంట్ వారు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం.ప్రతాప్ విచ్చేసి మట్టి గణపతులను విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ,పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టిగణపతులనునెలకొల్పాలన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక పంపిణీ

### శ్రీ ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్- ఆగష్టు26: (నవ భూమి ప్రతినిధి)** నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి నగర్ లో కల శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ నందు ,ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున చైర్మన్ ఫౌండర్ శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి విద్యార్థులకు మట్టి గణపతి లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మనమందరం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని దానివల్ల పర్యావరణం కాపాడపడుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ మట్టి విగ్రహాలను పెట్టడం వల్ల వాటి తయారీలో ఎటువంటి రసాయనాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి హానికరమైనవి లేనందువల్ల పర్యావరణానికి మన మెంతో మేలు చేసిన వారం అవుతామని, జల కాలుష్యం నుండి పశువులను, పక్షులను కాపాడిన వారమవుతామని బోధించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య రెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

### త్రివేణిలో మదర్ తెరిసా చారిటబుల్ కార్యక్రమాలు

**ఖమ్మం నవభూమి ఆగస్టు 26:** మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తెచ్చిన పళ్ళు , బ్రెడ్, బిస్కెట్స్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాథ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చారిటీలో భాగంగా జై జవాన్ జై కిసాన్ కార్యక్రమానికి గవర్నర్‌కి ఒక లక్ష రూపాయలు విరాళం అందచేసిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలి

### ■ ఆశా వర్కర్ల యూనియన్ నేతల డిమాండ్





**మేడ్చల్- ఆగస్టు 26 :( నవభూమి ప్రతినిధి)** ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హేమలత, ఎం రేవతి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ హేమలత అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి, హేమావతి ఎం.రేవతి లు మాట్లాడుతూ . ఆశా సమస్యలను పరిష్కరించాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతన జీవోను అమలు చేయనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లు సమ్మె సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చేస్తామని, ఆశ వర్కర్ల సమస్యలు లేకుండా చేస్తామని వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఆశ వర్కర్ల పైన ఏఎన్ఎంలు సుప్రవేజర్లు డాక్టర్ల వేధింపులు ఆపాలన్నారు. అర్హత కలిగినటువంటి ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పనిచేయడం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేక విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పారితోషకాలు తగ్గించకుండా యధావిధిగా గతంలో చెల్లించినట్లుగా సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము పెంచిన పారితోషకాల చెల్లింపు ఫిక్స్ వేతనం రూ. 18 వేలతోపాటు ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి కే. ఉన్ని కృష్ణమాట్లాడుతూ ఎన్నికల ముందు సమ్మెలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలను 2024 ఫిబ్రవరి 9న జులై 30 డిసెంబర్ 10న గత ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు గత సంవత్సరము డిసెంబర్ నెలలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ప్రతి ఆదివారం పండుగ సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు ఆశలకు యూనిఫార్మ్ ప్రభుత్వమే సరఫరా చేసి నాణ్యమైనటువంటి బట్టలను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధా, కోమలత, వాసంతి, అనిత, సబియా, లత, పద్మ లలిత, కవిత, యాదమ్మ పాల్గొన్నారు

## లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### ■ పర్యావరణహిత గణపతుల తయారీతో చిన్నారుల సృజనాత్మక ప్రతిభావిహారం









**హైదరాబాద్, - ఆగష్టు 26: (నవభూమి ప్రతినిధి)-** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్లో వినాయక చవితి వేడుకలు ముందస్తుగా ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు కేవలం పండుగ ఆనందం మాత్రమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంనిచ్చే అద్భుతమైన సాంస్కృతిక వేడుకలుగా నిలిచాయి.

నుండి 5వ తరగతి వరకు (ప్రోగ్రామ్‌లలో) చదువుతున్న చిన్నారులు స్వయంగా కలర్‌ఫుల్ మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి తమ సృజనాత్మకతను అద్భుతంగా ప్రదర్శించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు మట్టి గణపతులను ఎంతో శ్రద్ధగా తయారు చేస్తూ పాఠశాల ప్రాంగణాన్ని ఉత్సాహంతో నింపారు. చిన్నారులకు వినాయకుడి పుట్టుక, జ్ఞానశక్తి, విఘ్నాలను అధిగమించే ధైర్యం వంటి విలువైన కథలను ఉపాధ్యాయులు ఆకట్టుకునే రీతిలో వివరిస్తూ పండుగను సాంస్కృతికంగా మరింత ప్రత్యేకం చేశారు. ఈ వేడుకలు చిన్నారుల్లో:

పర్యావరణ చైతన్యం పెంపొందించాయి
టీమ్‌వర్క్, సహకారం విలువలు నేర్పించాయి
ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం పెంచాయి
సాంస్కృతిక అవగాహనను మరింత బలపరిచాయి

లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ విద్యారత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ:

"పండుగలను నిజమైన అర్థంలో జరుపుకోవడం అంటే దేవుణ్ని పూజిస్తూ ప్రకృతిని రక్షించడం. పిల్లల్లో పర్యావరణహిత ఆచరణలు అలవాటు చేస్తే, రేపటి భారతదేశం పచ్చగా, సంతోషంగా మారుతుంది," అన్నారు. అలాగే విద్యార్థులు పుస్తకాల పాఠాలతో పాటు జీవన విలువలు, సృజనాత్మకతను నేర్చుకోవాలని ఆయన సూచించారు. చిన్నారులు రేపటి నాయకులుగా ఎదిగి దేశాన్ని మరింత వెలుగొందించగలరని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ వేడుకలతో పాఠశాలలో భక్తి, ఆనందం, పర్యావరణ చైతన్యం సమన్వయమై వినాయక చవితి వేడుకలు విశేషంగా నిలిచాయి. విద్యార్థులందరికీ గణపతి బప్ప మోర్య జ్ఞానం, ధైర్యం, విజయాన్ని ప్రసాదించుగాక!"

నవభూమి


## మట్టి వినాయకులను వాడాలి పర్యావరణాన్ని రక్షించాలి : కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి)** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు మండపాలలో మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకొని పర్యావరణాన్ని కాపాడాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం భూదేవి మహిళా పరుపతి సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మాక్దుం నగర్, భూదేవి హిల్స్, మైసమ్మ నగర్,ఆల్విన్ కాలనీ పేస్-2, సాంస్కృతిక సేవాసమితి వారు నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన భూదేవి మహిళా పరపతి సంఘ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు, కాలనీ వాసులు వినాయక భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపయ్య గౌడ్,మల్లారెడ్డి, శ్రీధర్, బ్రహ్మానంద చారి, త్రివేణి, రామ్మోహన్ గౌడ్, మధు, సాంస్కృతిక సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో చిన్న పిల్లలతో వనమహోత్సం






**కుత్బుల్లాపూర్ -ఆగస్టు26:(నవభూమి ప్రతినిధి)** 100 ప్రోగ్రాంలో భాగంగా, మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని పబ్లిక్ టాయిలెట్స్ ను సందర్శించడం జరిగింది, దుండిగల్ మున్సిపాలిటీ ఓడిఎఫ్ పరిధిలో ఉన్నది. బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదు, అందరూ పబ్లిక్, షీ టాయిలెట్ లనే వాడాలి, బహిరంగ మల మూత్ర విసర్జన చేసినచో వారికి జరిమానా విధించబడునని అందరికి వివరించినారు, అదే విధంగా చర్చి గాగిలాపూర్ గవర్నమెంట్ స్కూల్ ప్రాంగణంలో చిన్న పిల్లలతో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, హార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాల తయారీ

**ఖమ్మం నవభూమి ఆగస్టు 26:** స్థానిక మమతా హాస్పిటల్ రోడ్ లోని శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ నందు విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారి సృజనాత్మకత, నైపుణ్యాలు ప్రదర్శించారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల వితరణ



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(, నవభూమి ప్రతినిధి)-** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ ప్రజలకు సూచించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లో మంగళవారం ఉచిత మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యం తో కలుషితం అయిపోతున్నాయని వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు ఇతర కెమికల్స్ తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన జలం మరింత కలుషితమయ్యే ప్రమాదం నెలకొని ఉందని, దానికోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందరికి ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, జగదీష్, కోటేశ్వరరావు, గడ్డం గోవర్ధన్ రావు, సూర్యనారాయణ, జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజెందర్ సిబ్బంది రాకేష్, కిరణ్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన సనాతన ధర్మ సేన ప్రతినిధులు

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం హిందువుల గ్రేవి యార్డ్ ధార్మిక కార్యక్రమాలకు కేటాయించిన స్థలం యొక్క హద్దులను చూపించకపోవడం 2023లో ఆర్డీవో పంచనామా ప్రకారం కేటాయించిన న్యాయబద్ధంగా రావలసిన 3.20 ఎకరాల భూమికి 1.20 ఎకరాలనే ల్యాండ్ ఎవైలబిలిటీని చూపిస్తూ కేటాయించటం అదేవిధంగా నిన్న ఒక వర్గానికి సంబంధించిన ల్యాండ్ ని హద్దులను చూయించి హిందువుల కేటాయించిన భూమికి మాత్రం హద్దులను చూపకపోవడం ఇది హిందూసమాజాన్నికించపరచడమేనని ఒకే ప్రొసీడింగ్కాపీలోపొందుపరిచిన విధంగా ఇక్కడున్న అధికారుల వ్యవహరించాలని కొంతమంది ఆ స్థలంలో అక్రమ కట్టడాల నిర్మించి ఒక్కొక్క దాన్ని 20 నుండి 50 లక్షల అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని అలాంటి వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై చర్చించి విజ్ఞాపన పత్రాన్ని అందించడం జరిగింది. మా విన్నపానికి స్పందించిన అడిషనల్ కలెక్టర్ గారు మీ ప్రతిపాదనను పరిశీలించి మిగిలిన రెండు ఎకరాలను కూడా త్వరలోనే కేటాయిస్తామని అదేవిధంగా ప్రస్తుతం కేటాయించిన 1.20 ఎకరాల భూమి యొక్క హద్దులను వెంటనే ఏర్పాటు చేయాలని స్థానిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు సర్వేయర్ కు ఆదేశాలను జారీ చేయడమే కాకుండా పారదర్శకంగా వ్యవహరించాలని వెంటనే వారికి కేటాయించిన భూమి క హద్దులను చూపించి ఇవ్వవలసిందిగా సూచించారు. తమ అభ్యర్థులను మన్నించి కలెక్టర్ ఆదేశాల యొక్క ఉత్తర్వులను ప్రొసీడింగ్ కు ఆదేశించిన




అడిషనల్కలెక్టర్‌కి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ హిందువుల తరఫున సనాతన ధర్మసేన ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ భూముల కబ్జాపై ఆరా తీసిన అడిషనల్ కలెక్టర్ భూఆక్రములను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తి లేదని ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ భూములను రక్షించటం తమ బాధ్యత అని తెలియజేశారు. అడిషనల్ కలెక్టర్ ఆదేశాల పైన తన ధర్మసేన ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## బహదూర్‌పల్లి టెక్ మహీంద్రా యునివర్సిటీలో డ్రగ్స్ కలకలం



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 26:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, దుండిగల్మున్సిపాలిటీబహదూరపల్లి లోని టెక్ మహీంద్రా యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం లేపాయి. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం యాంటీ నార్కోటిక్ డీసీపీ సైదులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించింది. తనిఖీల్లో 1.5 కేజీల గంజాయి, 45 గ్రాముల ఓడీ వీడ్, 28 డ్రగ్స్ ప్యాకెట్లు, వెయింగ్ మిషన్, స్మార్ట్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 14 మంది విద్యార్థులను పరీక్షించగా 5 మంది పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది.ఈ సందర్భంగా పోలీసులు క్రైమ్ నెంబర్. 8/2025 , ?? 8(2), 20(2), 2(2)(2)(2), 27, 29 ఎన్టీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. డ్రగ్స్ రవాణా, వినియోగం కేసులో నావెల్లే తొంగ బ్రామ్ 21,








మియాపూర్, అంబటి గణేష్ 24, జీడీమెట్ల, బూస శివకుమార్ 26, జీడీమెట్ల, మహ్మద్ ఆషర్ జావేద్ ఖాన్ లను అదుపులోకి తీసుకున్నారు.

## మచ్చ చంద్రమౌళి గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 26: (నవభూమి ప్రతినిధి)** ఆలేరు నియోజకవర్గం పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు మచ్చ చంద్రమౌళి గౌడ్ 56 జయంతి సందర్భంగా వారి సతీమణి శ్రీమతి మచ్చ శ్రీదేవి గారితో కలిసి మచ్చ చంద్రమౌళి గౌడ్ గారి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆ నిస్వార్థ ప్రజా నాయకుడి దివ్య స్మృతికి ఘన నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తన నిస్వార్థ జీవితాన్ని ప్రజా సంక్షేమం కోసం అంకితం చేసిన ప్రజా నాయకుడు మచ్చ చంద్రమౌళి గౌడ్ అని గుర్తుచేశారు. తన రాజకీయ జీవితం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, చీకటిమామిడి గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించారాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బీసీ సంఘం నాయకుడు హరిశంకర్ గౌడ్, అత్వెల్లి మల్లేశం గౌడ్, బాలప్ప, బండి శ్రీనివాస్ గౌడ్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలంటూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఏఎస్ రాజు నగర్ కమిటీ హాల్‌లో మంగళవారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే పౌరులు రసాయన పూతల విగ్రహాలను వాడకుండా మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కోరారు. పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలను పూర్తిగా దూరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఎస్ రాజు అసోసియేషన్ అధ్యక్షుడు వీఎల్ నర్సింహారావు మాట్లాడుతూ కాలనీ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీల్లో డిజిటల్ ఆవిష్కరణలదే భవిష్యత్: యశ్వంతరావు

## చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొ. సంజీవ్ సోనావాణే

### ■ ఘనంగా అంబేద్కర్ వర్శిటీ 44వ వ్యవస్థాపక దినోత్సవం



**హైదరాబాద్, - ఆగష్టు 26: (నవభూమి ప్రతినిధి)-** రోజు రోజుకూ మారుతున్న ఆధునిక సవాళ్ళను అధిగమిస్తూ సరికొత్త డిజిటల్ ఆవిష్కరణలతో దూరవిద్యా విధానం అభివృద్ధిలో పయనిస్తోందని యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ వి.సి. ప్రొ. సంజీవ్ సోనావాణే పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన ఉత్సవాల్లో యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ ,వైసిఎంఓయు నాసిక్, మహారాష్ట్ వైస్-ఛాన్సలర్ ప్రొ.సంజీవ్ సోనావాణే ముఖ్య అతిథిగా పాల్గొని లి“సార్వత్రిక దూరవిద్యలో కృత్రిమ మేథ ఆధారిత పరివర్తనఅనేఅంశంపైస్మారకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సార్వత్రిక దూరవిద్య విధానం ఒక కొత్త యుగంలోకి ప్రవేశించిందని, దీనిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవశ్యకతను సంతరించుకుందని ప్రొన్నారు. ఈ ప్రక్రియలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిని ఎదుర్కోవడానికి అధ్యాపకులు నిరంతర అభ్యసనతోనే సాధ్యమని, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని ఆయన సూచించారు.ఆయావిశ్వవిద్యా లయాల్లో చదివే విధ్యార్థులను మొదటగా అధ్యాపకులు అర్థం చేసుకోవాలని, దానికి అనుగుణంగా పరిశోధనలు జరిపి విద్యార్థులకు ఉపయోగపడే కోర్సులను రూపొందించాలని ఆయన సూచించారు. నూతన అధ్యయనాలు, అవిష్కరణలు ఫలితాలను మెరుగుపరుస్తాయని వెల్లడించారు. జనరేటివ్ ఎఐ కంటెంట్ ఆధారితమైన ఆగ్మెంటెడ్, వర్చువల్ రియాలిటీ ఎఆర్ విఆర్ టి పరిజ్ఞానం కలిగిన టెక్నాలజీ ఆధారిత అధ్యయనాలు ప్రపంచవ్యాప్తంగా మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు. డిజిటల్ మౌళిక సదుపాయాల కొరత, సుశిక్షుతులైన బోధకుల లభ్యత వంటి సవాళ్లు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్నాయని, వాటిని అధిగామించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ దురవిద్యా వ్యవస్థలో నూతన ఆవిష్కరణలకు మార్గాలు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి దూరవిద్యను అందించడమే డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ లక్ష్యమని చెప్పారు.ఉద్యోగులను గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఇతర శాఖలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు వి-హబ్ తో ఒప్పందం, ఉపాధి ఆధారిత వేతనంతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. చైనాలో పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు డిజిటలీకరణ జరిగిందని పేర్కొన్నారు. త్వరలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిజిటల్ రిసోర్స్ సెంటర్ ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లండించారు. దేశంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కుట్రతో సార్వత్రిక దూరవిద్యను సామాన్యులకు దూరం చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 44 సంవత్సరాల్లో సాధించిన విజయాలను గర్వంగా చెప్పకుంటూనే, సమాజానికి మరింత సహాయకారిగా నిలిచేలా తమ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

విద్యార్థి సేవల బలోపేతానికి కృషి చేస్తున్నామని, దూరవిద్యలో అభ్యసించిన విద్యార్థులకు అన్ని అవకాశాలను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి మాట్లాడుతూ కార్యక్రమ ఆవశ్యకతను, ముఖ్యఅతిథిని పరిచయం చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎల్. విజయ కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అనువాదిని సంస్థతో జరిగిన అవగాహన మేరకు ఒప్పద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం ఆ సంస్థ సీఈఓ డా. బుద్దా చంద్ర శేఖర్ మాట్లాడుతూ దేశీయంగా తయారు చేసిన టెక్నాలజీ మేరకు పని చేసే అనువాదిని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి అందించడాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అనతరం మైక్రో క్రేడేన్షియల్ కోర్సులను ప్రారంభించారు. ఈ కోర్సులకు టి. సుష్మనా రావు కో ఆర్డినేటర్ గా ఉన్నారు, ఆమె కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. ఆ తర్వాత సైన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సెమినార్ పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఇటీవల అకాడమిక్ ఇన్ సైట్స్ సంస్థ ప్రకటించిన దేశంలోని 10 బిజినెస్ స్కూల్స్ లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎం.బి. ఏ. (హాస్పిటల్ %డ% హెల్త్ కేర్ మేనేజ్మెంట్) గుర్తింపు సర్టిఫికేట్ ను ఆ విభాగ డీన్ ప్రొ. ఆనంద్ పవార్, విభాగ అధిపతి ప్రొ. రాబింద్రనాద్ సోలమన్ కు అందించారు. వీసీ ఘంటా చక్రపాణి సొంతంగా సేకరించుకున్న1100ల పుస్తకాలను యూనివర్సిటీ లైబ్రరీకి అందిస్తూ ఆ పుస్తకాల వివరాలను లైబ్రరీ ఇంచార్జ్ ప్రొ. రజనీకి అందించారు. యూనివర్సిటీకి సరికోత్త ఎంబ్లెమ్ రూపొందించిన ప్రఖ్యాత ఆరిస్ట్ ఏలే లక్ష్మణ్, మరో ఆర్టిస్ట్ డా. గోనే లింగ రాజులను ఘనంగా సత్కరించి క్యాష్ ప్రైజ్ అందించారు. కార్యక్రమంలో యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. వాయు నందన్, కృష్ణా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. వెంకయ్య, ప్రొ. సుధా రాణి, ప్రొ రాజశేకర్ రెడ్డి, ప్రొ. వెంకటయ్య, ప్రొ. కిరణ్మయి, ప్రొ. సోలమన్, ప్రొ. పల్లవీ కాబడే, ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, ప్రొ. మాధురి, డా. ధర్మా నాయక్, ప్రొ. వెంకట రమణ, ప్రొ. బోజు శ్రీనివాస్, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకముందు విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి,దూర విద్యను దేశంలో మొదటగా ప్రవేశ పెట్టిన దూర విద్యా పితామహుడు ప్రొ. జి. రామ్ రెడ్డి చిత్ర పటానికి ముఖ్యఅతిథి ప్రొ సంజీవ్ సోనావాణే, వీసీ ప్రొ ఘంటా చక్రపాణి, డైరెక్టర్లు, డీన్లు, బోధన, బోధనేతర సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులర్పించారు.










# సాదాబైనామాల పరిష్కారానికి దారి చూపిన భూభారతి

## తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి ఆగస్టు 26 :-** భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు. రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 26 నవభూమి:** అశ్వారావుపేట మండలం తిరుమల కుంట వినాయకపురం గ్రామాలలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అశ్వారావుపేట సిఐ పింగళి నాగరాజు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణనాథుడి విగ్రహాలను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ పింగళి నాగరాజు మాట్లాడుతూ అసహజమైన రంగులతో చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17 ఏళ్లుగా ప్రతి ఏటా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ గొప్ప విషయం అని ప్రశంసించారు. సమాజ హితం కోరే కార్యక్రమాలు చేపడుతున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యాజమాన్యం సిబ్బందిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి శీమకుర్తి రవి కిరణ్, ప్రింట్ మీడియా ప్రతినిధి శీమకుర్తి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, ప్రసాద్, మురళి, రాజేష్, పొట్ట రాజులు తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉపవాస దీక్షలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 26:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో తేరాపంతీ జైన్ ఆధ్వర్యం లో నిర్వహించిన నవరాత్రి ఉపవాస దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తో కలసి పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమం లో సాధ్వి డా. గవేషన జీ శాంతి సందేశం వినిపించడం జరిగింది ,అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన దేశం లోని సనాతన ధర్మం రక్షణ మరియు జైన్ సమాజం చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఈ ఉపవాస దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగింది అలాగే కార్యక్రమ నిర్వాహకులు సుశీల్ సంచేటి,హేమంత్ సంచేటి, ముకేష్ చోరీదా, లక్ష్మీపత బైద్, బాబులాల్ బైద్, బాబులాల్ బెంగని,పవన్ సహత మరియు తదితరులు పాల్గొనటం జరిగింది.









# 365 రోజులు నేతన్నలకు పని కల్పిస్తున్న రేవంతన్న ప్రభుత్వం

**(1 వ పేజీ తరువాయి)** పవర్ లూమ్ కార్మికుల సౌలభ్యం కోసం ఈ పథకం కాల పరిమితిని 36 నెలల నుండి 24 నెలలకు తగ్గించడం జరిగింది.

నేతన్న భరోసా:- ఈ పథకంలో భాగంగా జియో ట్యాగ్ మగ్గాలు గల వాస్తవ చేనేత కార్మికులకు నిర్దేశించిన వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేసిన చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు మరియు అనుబంధ కార్మికునికి 6 వేల రూపాయలు అందించడం జరుగుతుంది. ఈ పథకం అమలుకు 12 కోట్లు కేటాయించడం జరిగింది.

తెలంగాణ చేనేత బ్రాండ్ కోసం ప్రత్యేక లేబుల్ ను ఆవిష్కరించడం జరిగింది. తద్వారా వినియోగదారులు నాణ్యమైన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరుగుతుంది.

నేతన్న భద్రత: - నేత కార్మికులకు మరణానంతరం వారి కుటుంబాలకు బాసటగా నిలవాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేతన్న భద్రత పథకాన్ని రైతు బీమా తరహాలో అమలు చేయడం జరుగుతున్నది. ఏ కారణం చేతనైనా నేత కార్మికుడు మరణిస్తే, వారి నామినికి 5 లక్షల రూపాయలు వెంటనే అందించడం జరుగుతుంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు 401 మంది మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు రూ. 20.05 కోట్లను బీమా కింద అందించడం జరిగింది. వయసున్సతో నిమిత్తం లేకుండా ఈ పథకం ద్వారా పనిచేస్తున్న ప్రతి నేత కార్మికున్ని బీమా పరిధిలోనికి తీసుకురావడం జరిగినది. ఈ సంవత్సరం వరకు 40,834 మంది నేత కార్మికులు అనుబంధ కార్మికులు నమోదు చేసుకున్నారు. సిరిసిల్ల జిల్లాలో నేతన్న బీమా కింద 5188 మంది నమోదు చేసుకున్నారు.

**ఇందిరా మహిళా శక్తి చీరలు:** ఇందిరా మహిళా శక్తి చీరల పథకంతో నేతన్నలకు నిరంతరం పని కల్పింపు. పవర్ లూమ్ కార్మికులకు 6 నుండి 8 నెలల వరకు నిరంతరం పని కల్పించడం జరుగుతుంది. ప్రధానంగా సిరిసిల్ల పవర్ లూమ్ కార్మికులకు లబ్ధి చేకూరుతుంది. సిరిసిల్లలోని సంఘాలలో యూనిట్లలో చీరల ఉత్పత్తి జరుగుతున్నది.

- ఈ పథకం కింద 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంవత్సరానికి 2 చీరలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ ఏర్పాటు:

రాష్ట్రంలోని నేత కార్మికుల పిల్లలకు హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ రంగంలో నూతన సాంకేతికతను అందించేందుకు గాను 3 సంవత్సరాల డిప్లోమా కోర్సును ఈ ఇన్స్టిట్యూట్ ద్వారా అందించడం జరుగుతుంది. ప్రస్తుతం 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

యార్న్ డిపో ఏర్పాటు:

- రూ.50 కోట్లతోవేములవాడలో ను నోడల్ ఏజెన్సీగా అక్టోబర్ 5, 2024 నయార్న్ డిపో ఏర్పాటు చేయడమైనది. ఇప్పటికే 2253 టన్నుల నూలును (99) మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు క్రెడిట్ పద్ధతిలో సరఫరా



చేయడం జరిగింది. ఈ యార్న్ డిపో ఏర్పాటు అనేది పవర్ లూమ్ ఆసాముల దీర్ఘకాలిక డిమాండ్. - ఇది చిన్న యూనిట్ హోల్డర్లు / ఆసామీలు స్వతంత్ర్యంగా టెస్కో నుండి ఆర్డర్లు తీసుకొని వస్త్రాలు ఉత్పత్తి చేయడానికి సహాయ పడుతుంది.

**రుణమాఫీ:-** 33.00 కోట్లతో చేనేత కార్మికులకు లక్షవరకు రుణమాఫీ. తద్వారా 5691 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందనున్నారు.

టెస్కోకు బకాయిలు విడుదల:

కుబకాయిఉన్ననిధులురూ.630 కోట్లనుప్రభుత్వం విడుదల చేసింది. తద్వారా చేనేత సహకారం సంఘాలకు, సంఘాలకు చెల్లింపులు చేయడం జరిగింది. జి.వో నెం. 1 ద్వారా అన్నిప్రభుత్వశాఖలకుకావలసినవస్త్రాలను ద్వారాకొనుగోలుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

- దీంతో ఈ సంవత్సరంలో టేస్కోకు రూ.588 కోట్ల విలువైన వస్త్రాలసరఫరాకు ఇండెట్స్ రావడం జరిగింది.

పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం విద్యుత్ సబ్సిడి:


పవర్ లూమ్ యూనిట్లకు 25%నూ% వరకు 50 శాతం విద్యుత్ సబ్సిడీని అందించడం జరుగుతుంది.

ఈ పథకం కింద సిరిసిల్ల ప్రాంతంలో సుమారు 2 వేలకు పైగా యూనిట్లు ప్రయోజనం పొందుతున్నాయి.

**యార్న్ సబ్సిడీ బకాయిల విడుదల:**

మరమగ్గాల కార్మికులకు 10% నూలు సబ్సిడి పథకం కింద 2018 నుండి 2022 వరకు ఉన్న అన్ని బకాయిలు రూ.39.72 కోట్లు విడుదల.

అప్పరల్ పార్క్ లో టెక్స్ పోర్టు ఇండస్ట్రీస్ ను ఎప్రిల్ 2025 లో ప్రారంభించడం ద్వారా సిరిసిల్ల చుట్టు ప్రక్క గ్రామాల నుండి 800 మంది మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు మంత్రి తుమ్మల.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ నియోజక వర్గ ఇన్ ఛార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ జిల్లా కలెక్టర్ సందీఫ్ కుమార్ జిల్లా లైబ్రరీ చైర్మన్ నాగుళ్ళ సత్యనారాయణ గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేలుమల స్వరూపరాణి పాల్గొన్నారు


జగతి బి.సి. సమానత్వ సాధన సంక్షేమ సంఘం
సమ భావనల సమైఖ్య వేదిక
న్యాయ బద్దంగా బీసీలకు రావాల్సిన వాటా సాధించడమే మా లక్ష్యం
రాజ్యాంగం కల్పించిన బీసీ హక్కులు అమలయ్యే విధంగా పోరాటం...
జగతి బి.సి. సమానత్వ సాధన సంక్షేమ సంఘం
సమ భావనల సమైఖ్య వేదిక
కోయల్‌కర్ రామ్‌దయానంద్
అధ్యక్షులు
షేక్ అబ్దుల్ అజీద్
రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్
జి. వేణు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్
మారే మురళి కృష్ణ
రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భద్రాద్రి కొత్త గూడెం
కొత్తపేట సబిత
రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, వరంగల్
వి. రామ్‌రాజ్
రాష్ట్ర కోశాధికారి, నిజామాబాద్
జయుల్‌కుందేకర్ జగదీష్
రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైదరాబాద్
నర్సింగ్ రావు
జాతీయ గౌరవ సలహాదారులు, వికారాబాద్
డిబ్బికర్ శ్రీనివాస్
జాతీయ సలహాదారులు, రంగారెడ్డి
జెఎస్ఆర్ క్రాంతి త్రినేత్రుడు
రాష్ట్ర సలహాదారులు, వరంగల్